# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 01 జనవరి, 2025 | పేజీలు : 3


## ఉద్యోగ విరమణ

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేందంలో క్షేత్ర సహాయకుడిగా విధులు నిర్వహిస్తున్న బడుగు శ్రీరాములు ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రతి ఒక్కరికి తప్పదని, కాని ఉద్యోగంలో వారు ఎంతమేరకు పారదర్శకంగా బాధ్యతలు నిర్వర్థించారని వీడ్కోలు సభలో ప్రశంగించే వారి మాటలోనే అర్థమౌతున్నదని ఆయన పేర్కొన్నారు.

**నేస్తం అవార్డు ప్రదానం :** నార్కట్ పల్లి సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర క్షేత్ర అధికారి ఉద్యోగ విరమణ సందర్భంగా నేస్తం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో



బడుగు శ్రీరాములుకి పూలే జాతీయ సేవా పురస్కారంను నేస్తం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టిజి లింగం గౌడ్,ఈసీ మెంబర్స్ షణ్ముఖ చారి, బండారు రాజ్యలక్ష్మి, జక్కల రాజశేఖర్, నాగ చారిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి విజయ్ కుమార్, సిబ్బంది, మాజీ జడ్పీటీసీ సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, కూరెళ్ల విఠలాచార్య తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/డిండి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి సంజీవ, బొడ్డుపల్లి భాస్కర్‌లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## జాల నర్సింహారెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండలం ప్రజా ఆదరణ ఉన్న ప్రజా నేత పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి జన్మదన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చిత్రియాల, పోలేపల్లి గేట్ వద్ద అభిమానులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి చేసి నర్సింహారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అండాలమ్మ వెంటక్‌రెడ్డి ట్రస్ట్ ద్వారా లయక్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త దాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్త దాన కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ, శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామసభల ద్వారా గుర్తించాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను గ్రామసభల ద్వారానే గుర్తించాలని ఇండ్లు లేని పేదలందరికీ వెంటనే ఇండ్లను మంజూరు చేయాలని, ఇండ్ల మంజూరిలో ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకతను పాటించాలని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, వలిగొండ పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహులు డిమాండ్ చేశారు. మంగళవారం రోజు వలిగొండ పట్టణంలోని సిపిఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి నానంచర్ల రమేష్, నాయకులు కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, ధ్యానబోయిన యాదగిరి, అండమ్మ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కోల మల్లమ్మ మృతి

**ప్రజాపక్షం/చండూరు:** నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆదర్శంగా నిలిచినటువంటి కోల మల్లమ్మ సోమవారం రాత్రి చండూరు మండలం పడమటితాళ్ల గ్రామంలో తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం మల్లమ్మకు (110) మల్లమ్మ మొదటి నుంచి భారత కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తనదైన పోరు మార్గంలో సహకరించారు. బిన్‌రెడ్డి, ధర్మభిక్షం, జోగు రంగ నాయకులు,చిలుకరాజు మారయ్య వంటి తదితర సాయుధ రైతాంగ పోరాట దళాలకు సహకరించేవారు. నేటి మావోయిస్టు పోరాటాలకు సైతం కనకల్లు రాచకొండ లాంటి దళాలకు సహకరిస్తూ అందులో పని చేస్తున్న వారికి బువ్వ పెట్టి పోరు బిడ్డలను కంటికి రెప్పలా కాపాడుకున్న వీర వనిత కోల మల్లమ్మ. మల్లమ్మ మరణ వార్తతెలిసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు




నల్పరాజు రామలింగయ్య ఉడుతలపల్లి గ్రామానికి చేరుకొని మల్లమ్మ మృతదేహానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం , దోటి పాండరి , గాదపాక రమేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు గుర్రం వెంకట్‌రెడ్డి, చిలుకరాజు చెన్నయ్య ,మాజీ మావోయిస్టు పార్టీ నాయకుడు కావలి యాదగిరి మల్లమ్మ భౌతిక కాయంపై అరుణ పతాకాన్ని కప్పి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలన

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండలం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వలిగొండ తాహసిల్దార్ శ్రీనివాసరెడ్డి మధ్యాహ్నం భోజనం పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రభుత్వం అందించే మేను శుభ్రతను పరిశీలించి విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## టిజి సీడ్స్ బ్రాండ్ రైతన్నల నమ్మకానికి ప్రతిరూపం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో గల ముడమల్ల బ్రహ్మానందరెడ్డి తన పొలంలో వరి పంట ఎదుగదలను తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ అధికారిణి నసీమా మంగళవారం పరిశీలించారు. అనంతరం అక్కడే పొలంలో ఉన్న రైతును టీజీ సీడ్స్ వరి మొక్కల ఎదుగుదలను అడగగా తన పొలంలో గత 20 సంవత్సరాలుగా తెలంగాణ సీడ్స్‌నే వాడుతున్నానని, టీజీ సీడ్స్ మంచి రకం విత్తనాలను రైతులకు అందిస్తుందన్నారు. బీపీటీ రకం మంచి క్వాలిటీతో పెరుగుతుందని, దిగుబడి బాగా వస్తుందని, పిలకశాతం ఎక్కువగా ఉందని అన్నారు.

## బుచ్చమ్మ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/చింతపల్లి :** మాతతల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దొంతం అలివేలు సంజీవరెడ్డి మాతృమూర్తి దొంతం బుచ్చమ్మ మృతి బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల పరిధిలోని తమ సొంత గ్రామమైన వింజమూరులో మంగళవారం బుచ్చమ్మ మృతి చెందారు. బుచ్చమ్మ మృతదేహానికి బాలునాయక్ పూలమాలలు వేసి, నివాళులర్పించి సంజీవరెడ్డి కుటుంబానికి ఎంఎల్ఏ తన ప్రగాఢ సానుబూతిని తెలిపారు. అదే విధంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి మృతురాలికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిరాజ్‌ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు వెంకటనర్సింహ్మారెడ్డి, ఎరుకల వెంకటయ్యగౌడ్, ముచ్చర్ల యాదగిరి, భాస్కర్ రెడ్డి, నర్సిరెడ్డి, యాదయ్యగౌడ్, హరినాయక్, దండేటికర్ ప్రసాద్, మోహన్, ఆరెకంటి రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజానీకానికి ఎంఎల్ఏ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతో షాలతో పాడి పంటలతో ఈ సందర్భంగా సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరు కుంటూ మంగళవారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర 2025 శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా ప్రజలు కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనతో ముందుకు సాగాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలను మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాత్రి సమయంలో రోడ్లపై రాకుండా కుటుంబ సభ్యులతో ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. 2024లో కాంగ్రెస్ ప్రభుత్వం అంత శూన్యమే మిగిల్చిందని 2025లోనైనా కనువిప్పు కలిగి అభివృద్ధికి బాటలు వేయాలని ఆశీస్తున్నట్లు తెలిపారు. కొత్త ఏడాది అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

## జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/యాదాద్రి :** ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు శుభాకాంక్షలు తెలిపారు. 2025వ సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అభిలషించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని మరింత పట్టుదల, కృషితో తో విజయాలను కైవసం చేసుకోవాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపునందించే సంవత్సరం కావాలని కలెక్టర్ అభిలషించారు. తనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు బొకేలు, పుష్ప గుచ్చాలు తేవొద్దని జిల్లా కలెక్టర్ హనుమంత రావు తెలిపారు. అధికారులకు బొకేలు, పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలపడం సహజమని, అయితే వాటికి బదులుగా పేద విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర సామగ్రి ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు బొకేలు, పుష్ప గుచ్చాలు తేవొద్దని, నోటు పుస్తకాలు, పెన్ను లు, పెన్సిళ్లు వంటివి అందించి పేద విద్యార్థులకు చేదోడువాదోడుగా నిలవాలని, వాటిని త్వరలో విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.



## మధ్యాహ్న భోజనం పరిశీలన

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని ఇస్కిల్ల గ్రామంలో ఎంపీడీవో యాకుబ్‌నాయక్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో పాటు భోజనం చేశారు. భోజన సదుపాయాలు,భోజనం రుచికరంగా ఉండడంతో ప్రధానోపాధ్యాయులను, సిబ్బందిని అభినందించారు. పాఠశాల పరిసర ప్రాంతమంతా అన్ని సౌకర్యాలతో చక్కటి ఆహ్లాదకర వాతావరణంలో పాఠశాల కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసులు, ఉపాధ్యాయులు,పంచాయతీ సెక్రటరీ, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## ఫ్యాన్ బహూకరణ



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సిపిఐ ఆఫీసుకు సిపిఐ సీనియర్ నాయకుడు ఈదమల్లయ్య ఫ్యాన్ బహుకరణను సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీరమల్ల యాదయ్య, పల్లె మల్లారెడ్డి, కరెంటోత్ బాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి పూజ మహోత్సవం



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** తుర్కపల్లి మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు మండలకాలం అయ్యప్ప దీక్షను పూర్తిచేసుకుని పెండెం శ్రీనివాస్ గురు స్వామి కరకమలములచే, తిప్పారం నగేష్ సన్నిధానం గురుస్వామి ఆధ్వర్యంలో ఇరుముడి పూజ పూర్తి చేసుకొని శబరి యాత్రకు బయలుదేరారు. ముల్కపల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో ఇరుముడి పూజలు ఘనంగా నిర్వహించి శబరి యాత్రకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు పత్తిపాటి హనుమంత రావు, తిప్పారం నాగ తిప్పారం, తిప్పారం బ్రహ్మచారి, కూరెళ్ళ సందీప్ చారి, శ్రీనివాస్, మణికంఠ, సుంకి శివ,బాలకృష్ణ, దొమ్మాట భాస్కర్, వెంకటేష్ రాసాల ఐలేష్,మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, దొంకెన రాజు గౌడ్, కలాశికం జగదీష్ పాల్గొన్నారు.

## మహా పడిపూజ

**ప్రజాపక్షం/మోటకొండూర్:** మోటకొండూరు మండలంలోని తేర్యాలలో బీరకాయల దుర్గా ప్రసాద్ ఇంటి ఆవరణలో జీడికల్ రామచంద్ర స్వామి గుడి ప్రధాన అర్చకులు వేదమంత్రాలు ఉపదేశించగా బసవేశ్వర గురుస్వామి కరకములచే మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. పెండెం శ్రీనివాస్, రఘునాథరాజు, పాండు, శ్రీశైలం కృష్ణ, వెంకట్ గురుస్వాములతో పాటు డాక్టర్ సంధ్య రాణి, మ్యూజిక్ డైరెక్టర్ అమిత్ కోరాటి, బజన బృందం తదితదితరులు హాజరవగా చిరంజీవి బిక్ష ఏర్పాట్లు చేశారు.



# యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా అరుణ



**ప్రజాపక్షం/చిట్యాల:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కమిటి సభ్యురాలిగా బదుగు అరుణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డిసెంబర్ 28 నుండి 30 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన ఫెడరేషన్ 6వ విద్యా వైజానిక మహాసభ ముగింపు రోజున ఎన్నిక చేసిన ఫెడరేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గంలోకి అరుణను తీసుకున్నారు. ప్రస్తుతం అరుణ జిల్లా ఉపాధ్యక్షురాలిగా బాధ్యతలను నిర్వర్తిస్తుంది. ఆమె నల్లగొండ జిల్లా చిట్యాల మండలం అరెగూడెం గ్రామం లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. ఈ సందర్భంగా ఆమె పత్రికా ప్రకటనను విడుదల చేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం గతంలో తాను కృషి చేశానని, రాష్ట్ర పదవితో తనకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఉపాధ్యాయుల హక్కులను నెరవేర్చడం కోసం అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ అనే ఆశయాలతో తాను పనిచేస్తానని అరుణ అన్నారు. ఆమె ఎంపిక పట్ల మండల కమిటి అధ్యక్ష, కార్యదర్శులు ఏశమల్ల నాగయ్య, గడగోజు సతీష్, నాయకులు రంగా రామలింగయ్య, పూర్వ నాయకు లు కుకుడాల గోవర్ధన్, కాలం అనంతరెడ్డి, కొండకిం ది అంజిరెడ్డి అభినందనలు తెలియజేశారు.

# భవిష్యత్తులో ప్రమాదాలు జరగకుండా రక్షణ రీలింగ్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** జలాల్పురం చెరువు కట్ట వద్ద భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఇనుప రక్షణ వలయాన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఇటీవల కాలంలో పోచంపల్లి శివారు గ్రామమైన జలాల్ పురం చెరువు కట్ట వద్ద వరుస ప్రమాదాలు జరిగి కొంతమంది యువకులు చనిపోవడంతో వార్తల్లోకి ఎక్కిన సంఘటనలకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసేందుకు రూ.20 లక్షల నిధులను మంజూరు చేసిన దరిమిలా మంగళవారం ఆయన ఆర్ అండ్ బి అధికారులతో క్షేత్ర పరిశీలన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు



సామ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాసులు,టౌన్ అధ్యక్షుడు భారత లవకుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పునూతల వెంకటేశం, సీనియర్ నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సమాచార హక్కు చట్టం సంఘ అధ్యక్షులు ఏర్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# విద్యుత్ రంగ ప్రైవేటీకరణను అడ్డుకుందాం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** కేంద్రంలో మూడవ సారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నిస్తుందని దానిని ప్రతి ఒక్కరు అడ్డుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఈఈ కార్యాలయంలో ఆర్టిజన్ కార్మికులతో కరపత్రం పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే చండీగర్, ఉత్తర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో డిస్కంలను ప్రైవేట్‌పరం చేసే ప్రయత్నంను మొపదలు పెట్టిందన్నారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేట్ పరం చేసి కార్మికులు, ఉద్యోగులను రోడ్డుపడేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. లాభాలతో నడుస్తున్న సంస్థను గుజరాత్ మిత్రుడు ఆదానికి అప్పజెప్పి ప్రజలపై భారం మోపాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. విద్యారంగాన్ని విక్రయించాలనే నిర్ణయాన్ని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, నరేష్, ఉపేందర్ పాల్గొన్నారు.

# సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** సుప్రీంకోర్టు తీర్పును తెలంగాణలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ'సామాజిక ఉద్యమ నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 3న హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేల గొంతులు దండోరా సాంస్కృతిక మహా ప్రదర్శన విజయవంతం చేయాలని ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి కోరారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజక వర్గాల మండలాల నుండి వివిధ ప్రజా కళానాయకులు డప్పు కళానాయకులు ఎంఎస్పి, ఎమ్మార్పియస్, యం ఈ ఎఫ్, యం యస్ ఎఫ్ సంఘాల నుండి ఉమ్మడి నల్లగొండ జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ, ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రాంచంద్రయ్య మాదిగ, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బండారు రవివర్ధన్ మాదిగ, సూర్యాపేట, నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల అధ్యక్షులు కళానాయకుల అధ్యక్షులు యాతకుల రాజన్న మాదిగ, బకారం శ్రీనివాస్ మాదిగ, నల్ల చంద్ర స్వామి మాదిగ, ఇరిగి శ్రీశైలం మాదిగ, చింత వినయ్ మాదిగ, దుబ్బ రామకృష్ణ మాదిగ, జాతీయ ప్రధాన కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలు, గుట్కాలకు దూరం

**ప్రజాపక్షం/కోదాడరూరల్:** విద్యార్థులు మత్తు పదార్థాలకు, గంజాయి, డ్రగ్స్, గుట్కాలకు దూరంగా ఉండాలని కోదాడ రూరల్ ఎస్ఐ అనిల్‌రెడ్డి కోరారు. మంగళవారం మండల పరిధిలోని కొమరమండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలు, రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఆన్‌లైన్ యాప్‌ల జోలికి వెళ్లవద్దని సూచించారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఎటిఎం పిన్ నెంబర్లు ఇతరులకు చెప్పవద్దన్నారు. అనంతరం కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది గోపయ్య, గురులింగం, కిష్టచారి పాల్గొన్నారు.

## అమిత్‌షా రాజీనామా చేయాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం:** భారత రాజ్యంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను అవమానపర్చిన కేంద్ర హోంశాఖ మంత్రి అమీత్‌షా వెంటనే తన పదవికి రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు వట్టెపు సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు మన రాజ్యంగ నిర్మాత అంబేద్కర్‌ను కీర్తిస్తుంటే మన దేశ నాయకులు మాత్రం ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సుందర మల్లేశ్వర్, నాయకులు జంగాల పుల్లయ్య, ఎస్‌కె పంతులు, జాని మియా, ఎరబోలు గోవిందరెడ్డి, ఎస్‌కె మస్తాన్, అలుగుల నర్సింహరావు, ఎస్‌కె సైదా, బ్రహ్మరెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని వినతి



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మంగళవారం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క జర్నిస్టుకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తానని హామి ఇచ్చారు. సమావేశంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కుకుడాల మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, గౌరవ అధ్యక్షుడు ఏటెల్లి శ్రీనివాస్, కోశాధికారి బత్తుల గణేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు ఎండి.గౌస్, అప్పం చెన్నకేశవ్, సహాయ కార్యదర్శులు మీర్జా హర్షద్‌బగే, సంయుక్త కార్యదర్శి మద్దెగల్ల నరసింహా, నడిగోటి నాగేష్, కార్యవర్గ సభ్యులు లవణం ఉపేందర్, నాగటి యాదయ్య, నడిగోటి కృష్ణ, మాంద్ర సత్యం పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన వసతుల పరిశీలన

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం ):** మండలంలోని పల్లెర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న బోజన వసతులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఉపాధి హామిలో చేపడుతున్న నర్సరీ మొక్కల పెంపకం పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో, రాములు నాయక్, ఏపీవో రమేష్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





## బోరెడ్డి సంజీవరెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులు

**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండల కేంద్రానికి చెందిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిఎ బోరెడ్డి సంతోష్ రెడ్డి తండ్రి బోరెడ్డి సంజీవరెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు.కాగా మంగళవారం వారి మృతదేహానికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం, మాజీ సర్పంచ్ వెంకటేష్,పాల్గొన్నారు.

## అమిత్ రెడ్డి జన్మదినం



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలంలో గుత్తా వెంకట్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. అనంతరం కండర క్షీణిత బాధితులకు అలాగే పుట్టపాకలో ఉన్న శ్రీ యాదాద్రి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు, అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, డిజి లీవీటి యాదాద్రి జిల్లా అధ్యక్షులు కత్తుల బాలు, లింగస్వామి, జనపాల స్వామి, చిలివేరు రమేష్, కోడూరి కుమార్, జోకు చిరంజీవి, మేకల పరమేష్, శ్రీ యా దాద్రి ఆశ్రమం నిర్వాహకులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన పందుల మల్లయ్య కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ, గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, కొత్తపెల్లి పెంటయ్య, కొత్తపెల్లి నరసయ్య, కుసుమను సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఇరుముడి మహోత్సవం

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మండలంలోని వెలిశాల గ్రామంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి, శివస్వాముల ఇరుముడి మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇరుముడి కట్టుకున్న స్వాములకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్‌లు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామశాఖ అధ్య



## ఐలు ప్యాకెట్ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** సేద్ డెమోక్రసి, సేవ్ కాన్‌స్టైన్సీ అనే నినాదంతో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ముద్రించిన ప్యాకెట్ క్యాలెండర్‌ను రామన్నపేట బార్ అసోసియేషన్ హాల్‌లో ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి.మజీద్, ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డిలు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రమాదంలో పడ్డాయని, రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందన్నారు. 2019 తరువాత తెలంగాణ బార్ కౌన్సిల్‌లో ఎన్‌రోల్ చేసుకున్న అడ్వకేట్స్ అందరికి హెల్త్‌కార్డులు అందించాలని, జూనియర్ న్యాయవాదులకు రూ.5వేల స్కాలర్‌షిప్స్ అందించాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి కేమ రామదాసు, సీనియర్ న్యాయవాది దుచర్ల నరేందర్ రావు, ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు పాల్వంచ జగతయ్య, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి లింగయ్య, సుక్క శ్రవణ్‌కుమార్, గుంటోజు కనకాచారి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు ఊడ్చుతూ నిరసన



**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొల్గూరి కృష్ణ బొమ్మగాని రాజులు డిమాండ్ చేశారు.సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 22 వ రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా ఉద్యోగులు రోడ్లు ఊడ్చుతూ నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు పీసీసీ అధ్యక్ష హోదాలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెంటనే సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానన్న హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం ప్రభుత్వంతో జరిగిన చర్చలు నిరాశను మిగిల్చాయాని రెగ్యులర్ చేస్తూ జీవో ఇచ్చే వరకు సమ్మె విరమించేది లేదని విద్యార్థుల శ్రేయస్సు దృష్ట్యా వెంటనే పరిష్కారం చూపాలని వారు కోరారు. సమ్మెకు మద్దతు గా ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి మురళీ కృష్ణ, పట్టణ కార్యదర్శి సూర్య తేజ లు హాజరై సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పల సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడకు ఎస్‌పి స్థాయి అధికారిని నియమించాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** జిల్లా ఏర్పాటుకు అవసరమైన అన్ని అర్హతలు, అవకాశాలు ఉన్న మిర్యాలగూడ జిల్లా కాలేదని, జిల్లా ఏర్పాటు ఉద్యమంతో జిల్లా స్థాయి హోదాగా గుర్తించి ఐపీఎస్ అధికారిని నియమించారని, దాంతో దాదాపు అన్ని సమస్యలు ఇక్కడే పరిష్కారమవుతాయని, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఐపీఎస్ అధికారిని సైతం నియమించాలని మిర్యాలగూడ జిల్లా సాధన సమితి స్టీరింగ్ కమిటీ సభ్యులు మారం శ్రీనివాస్, మాలోతు దశరథ్ నాయక్‌లు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పట్టణంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జిల్లా ఏర్పాటు సందర్భంగా అన్యాయానికి గురైన మిర్యాలగూడ ప్రత్యేక ప్రాంతంగా గుర్తించి అధికారులు నియామకంతోపాటు అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలన్నారు. విస్తృత పరిధి, వివిధ సమస్యలు నెలకొన్న మిర్యాలగూడలో ఎస్పీ స్థాయి అధికారి నిమాయకంతో అందరికి న్యాయంజరుగుతుందన్నారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, కోల సైదులు,అంజయ్య, కుక్కల సతీష్‌గౌడ్, జోసెఫ్, నగేష్, శ్రీధర్, సైదానాయక్, ఉషానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ పునర్వినియోగంపై అవగాహన

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** న్యూస్ పేపర్‌ను ఏ విధంగా పునర్వినియోగం చేసి వాడుకోవచ్చో, నూతన ఆలోచనలపై మంగళవారం మండల కేంద్రంలోని ఐప్లే అండ్ విజార్డ్ స్కూల్ విద్యార్థులకు ప్రిన్సిపల్ కే. సౌమ్య అవగాహన కల్పించారు. న్యూస్ పేపర్‌ను రీ సైక్లింగ్ చేసి వాటిని మరళ వినియోగించే విధానంను విద్యార్థులకు సమూలంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కావ్య, మంజూల, అయేషా, స్వేత, పవన్, పర్మిల్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆర్థిక సాయం అందించిన కంకణాల

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇరిగి నాగార్జున ఇటీవల కాలంలో అకాల మరణం చెందారు. దీంతో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి మంగళవారం నాగార్జున కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. కంకణాల వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు దండేటికర్ విజయ్‌ప్రసాద్, దండేటికర్ మోహన్, పూల యాదయ్య, బాదెపల్లి నిరంజన్‌గౌడ్, ఆరెకంటి జంగయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, బిచ్చానాయక్, నిమ్మ శంకరయ్య, ఆరెకంటి



## దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్:** మండలంలోని ఇమాంపేట గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాల కోసం విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కోఆర్డీనేటర్ సిహెచ్ పద్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 202526 విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఎస్‌సి, ఎస్‌టి, బిసి, జనరల్ కెటగిరి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు డిసెంబర్ 21 తేదీ నుండి ఫిబ్రవరి 1వ తేదీ వరకు దరఖాస్తులు ఆన్ లైన్ ద్వారా స్వీకరించనున్నట్లు తెలిపారు. 202425 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులని తెలిపారు. పూర్తి వివరాలకు ఇమాంపేట గురుకుల పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

## నేడు అయ్యప్ప మహాపడిపూజ

**ప్రజాపక్షం/చింతపల్లి :** మండల కేంద్రలోని సాయిసన్నిధిలో శబరిమల అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో నేడు ఉదయం పది గంటలకు అయ్యప్ప స్వామి మహాపడిపూజ నిర్వహిస్తున్నట్టు సాయిసన్నిధి ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనుంజయ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలంకార బ్రహ్మ శ్రీమాన్ శృంగారం ఆత్రేయచార్యుల ఆధ్వర్యంలో లక్ష్మి గణపతి హోమం, అయ్యప్ప అభిషేకం, పడిపూజ నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గురుస్వాములు చెనమోని రాములు, గోవిందు గిరి, చెట్లపల్లి హరిప్రసాద్‌లు కోరారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలలు, జెడ్పి పాఠశాలలను మంగళవారం కలెక్టర్ ఆదేశాను సారం అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. నాణ్యమైన ఆహార పదార్థాలను వినియోగించాలని, వంట గదిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి, మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి తిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపివో ధనుంజయ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశీలనలతోనే విజ్ఞానం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** క్షేత్ర స్థాయి పరిశీలనలతో వివిధ రంగాలపై విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వర్‌రావు అన్నారు. ఓకేషనల్ ఎడ్యుకేషనల్‌లో భాగంగా ఇండస్ట్రీయల్ విజిట్ కొరకు మంగళవారం స్థానిక జెడ్పి హెచ్‌ఎస్ పదవ తరగతి విద్యార్థులు నాగార్జున సాగర్ డ్యాం 815 మెగావాట్స్ పవర్ జనరేషన్, విద్యుత్ తయారి విధానం, టర్బైన్‌ల పనితీరును పరిశీలన కోసం వెళ్ళారు. జెన్‌కో ఏఈ చంద్రశేఖర్ రెడ్డి విద్యార్థులకు విద్యుత్ తయారి గురించి విద్యార్థులకు పూర్తిగా వివరించారు. పుస్తక పటనంతో, క్షేత్ర స్థాయి పరిశీలనతో వివిధ అంశాలపై పట్టు సాధించవచ్చని నాగేశ్వర్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, కట్టబోయిన శ్రీనివాసులు, అశోక్‌కుమార్, శోభారాణి, గీతాంజలి, నరేష్, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

